

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 22 జూన్ 2024


# ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



* ప్రమాణస్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్

* సభలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పరస్పర ఆలింగనం

శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ శాసనసభ్యుడిగా ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో ప్రమాణం చేయించారు. సభ ప్రారంభం కాగానే గౌరవ స్పీకర్ సభ్యులందరికీ సభా సంప్రదాయాలు వివరించి ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. మొదట ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని స్పీకర్ ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసేందుకు లేచి నిలబడగానే సభలో ఉన్న సభ్యులంతా గౌరవ సూచకంగా నిలబడి కరతాళధ్వనులతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను శాసనసభ్యునిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల విధేయుడిగా ఉంటూ విధులు నిర్వర్తిస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రొటెం స్పీకర్ శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి శ్రీ పవన్ కళ్యాణ్ గారితో రిజిస్టర్ లో సంతకాలు స్వీకరించారు. సభలోకి అడుగుపెట్టగానే ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.





## పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ పవన్ కళ్యాణ్ మనసులో ప్రత్యేక స్థానం: నాగబాబు



శతఘ్ని న్యూస్: గుంటూరు, జనసేన పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ పవన్ కళ్యాణ్ మనసులో ప్రత్యేక స్థానం ఉంటుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మెగా బ్రదర్ నాగబాబు అన్నారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి శుక్రవారం నాగబాబుని ప్రత్యేకంగా కలిశారు. గుంటూరు జిల్లాలో జనసేన పార్టీ చేసిన పోరాటాలు, ప్రజా సమస్యలపై అవలంబించిన విధానాలపై సుమారు అరగంటకుపైగా ఇరువురూ మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి విప్లవ భావాలున్న నాయకులు అరుదుగా ఉంటారన్నారు. పవన్ కళ్యాణ్ ప్రతీ ఆలోచన, ప్రతీ అడుగు సమాజం, దేశం చుట్టూనే తిరుగుతాయని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడవటం అందరికీ గర్వకారణంగా ఉందంటూ పేర్కొన్నారు. వైసీపీ దుర్మార్గాలను, దాష్టీకాలను ఎదురుకోవటం సామాన్యమైన విషయం కాదన్నారు. పవన్ కళ్యాణ్ చేసిన ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యులైన జనసైనికులను, వీరమహిళలను ప్రజలెప్పటికీ మరచిపోరన్నారు. పవన్ కళ్యాణ్ ఏం చేసినా, ఎలాంటి వ్యూహం పన్నినా అది అంతిమంగా అందులో ప్రజా శ్రేయస్సు దాగుంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమని పవన్ కళ్యాణ్ భావించారన్నారు. పవన్ కళ్యాణ్ త్యాగాలను, ఉన్నతమైన, విశాలమైన భావాలను ప్రజలు అర్ధం చేసుకున్నారన్నారని అందుకే కూటమికి చారిత్రాత్మక విజయాన్ని ప్రజలు అందించారని హర్షం వ్యక్తం చేశారు. కూటమి నేతృత్వంలో ప్రజారంజక పాలన ఎలా ఉంటుందో ప్రజలు చూడబోతున్నారన్నారు. మెగాఫ్యామిలీని అభిమానిస్తూ మూడు దశాబ్దాలుగా తమతో నడుస్తున్న అభిమానులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం బాగా కష్టపడుతున్నావంటూ నాగబాబు ఆళ్ళ హరిని భుజం తట్టి అభినందించారు.

## జనసైనికులకు పండగ రోజు




శతఘ్ని న్యూస్: తిరుపతి, అసెంబ్లీలో అడుగుపెట్టిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకి శుక్రవారం తిరుపతిలో స్థానిక నాలుగు కాళ్ల మండపం కూడలి వద్ద కేకును కట్ చేసి జనశ్రేణులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్షణం కోసం ఎన్నో సంవత్సరాల నుంచి వేచి ఉన్నామని, ఈరోజు మా కల నెరవేరిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులుకి వారు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
శనివారం, 22 జూన్ 2024






# మత్స్యకార జీవనశైలిలో శాసన సభలో అడుగుపెట్టిన బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం, మత్స్యకార సామాజికవర్గ జీవన విధాన శైలి తెలియపరిచేవిధంగా, సామాజికవర్గ సాంప్రదాయాలను స్మరించుకుంటూ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు అడుగుపెట్టిన నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ప్రమాణస్వీకార సంబరాలు





శతఘ్ని న్యూస్: తిరుపతి, ఆరని శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకార సందర్భంగా ఎమ్మెల్యేకి మద్దతుగా తిరుమల జనసేన మరియు ఆరని శ్రీనివాసులు యూత్ రియా హాస్పిటల్ నందు 500 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్, సుభాష్, మహేష్, సంతోష్, ఆర్య, సాయి, అజిత్ మరియు లోకేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ పది సంవత్సరాలపాటు రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం పవన్ కళ్యాణ్ అలుపెరగని పోరాటం చేశారు. అయితే ఎంతోమంది వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కూడా పవన్ కళ్యాణ్ ని వ్యక్తిగత విమర్శలు చేస్తూ, పెళ్లిళ్ల గురించి మాట్లాడుతూ ఆయనని అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వం అని ప్రగల్బాలు పలికిన వైసిపి పార్టీకి 11 సీట్లకు పరిమితం చేసి 163 మందిని అసెంబ్లీలోకి తీసుకుపోగలిగినటువంటి వ్యక్తిగా ఒక శక్తిగా పవన్ కళ్యాణ్ నిలబడ్డారు. పవన్ కళ్యాణ్ అంటే ప్రజా దీవెన ఆయనలో నిజాయితీ అలుపెరగని పోరాటం నిదర్శనం వీటన్నిటికీ మించి అసెంబ్లీలో ఇకనుంచి బూతులు ఉండవు. రాష్ట్ర అభివృద్ధి ఉంటది. రైతులు గురించే మాట్లాడుతారు. యువత కోసమే అన్నట్టుగా పరిపాలన జరుగుతుంది, తప్ప గతంలో వైసిపి నాయకులు మాట్లాడుకున్నట్టు బూతులు ఉండవు. నీతి నిజాయితీగా రాబోయే భావితరాల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీ సమావేశాలు కూడా జరుగుతాయి. ఎంతో క్రమశిక్షణగా దేవాలయం లాంటి అసెంబ్లీలో అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ ప్రతిపక్షాలను ప్రజా సమస్యలపైనే విమర్శలు జరుగుతూ ఒక క్రమశిక్షణ జరుగుతుందని. రేపు మనం అనేక విధాలుగా అసెంబ్లీ సమావేశాలను చూస్తే ఒక నీతి నిజాయితీ గల నాయకుడు మాట్లాడే మాటలు అన్నీ కూడా ఎంతో క్రమశిక్షణగా ఉంటాయనిదానికి మనం త్వరలోనే చూడబోతున్నాం. ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరూ కూడా నీతి నిజాయితీగా పని చేస్తారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం అక్బర్ అశోక్, అజయ్, మల్లి, రఘు, నాగు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన పోలిశెట్టి తేజ



శతఘ్ని న్యూస్: మైలవరం, ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామానికి చెందిన జనసైనికుడు చింతల రమేష్ ఎన్నికల సమయంలో అనారోగ్యానికి గురై చనిపోవడం జరిగింది. అదే సమయంలో వారి కుటుంబానికి జనసేన తరపున ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన పోలిశెట్టి తేజ. అందులో భాగంగా చింతల రమేష్ భార్య చింతల ఉమాకి తన సొంత కాళ్లపై నిలబడటానికి తన పిల్లల్ని పోషించుకోవడానికి కుట్టు మిషన్ మరియు మోటర్ను తమ వంతు సాయంగా మూలపాడు జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రమాణస్వీకారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న చల్లా రాజలక్ష్మి



శతఘ్ని న్యూస్: జగ్గంపేట, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గం నుంచి పవన్ కళ్యాణ్ గారు శాసనసభలో అడుగు పెట్టారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారాలు జరిగాయి. ఈ నేపథ్యంలో జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా జ్యోతుల నెహ్రూ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి తమ అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ ప్రమాణస్వీకారం చేయడంతో గ్రామ దేవత ఆ కనకదుర్గమ్మ వారి ఆలయాలకువెళ్లిఅమ్మవారికిప్రత్యేకపూజలునిర్వహించారు.జగ్గంపేటనియోజకవర్గంలో మంచి పరిపాలన అందించే నాయకుడు జ్యోతులు నెహ్రూ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం పార్లమెంటరీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణని కలిసిన గౌతమ్ కుమార్



శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లాలోని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నివాసంలో ఆయన ఆహ్వానం మేరకు జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే అందించారు. అనంతరం నియోజకవర్గం అభివృద్ధికి గురించి చర్చించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణని కలిసిన వాళ్లలో నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గౌతం కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షులు కేశవ, విడపనకల్ మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్ప మండల అధ్యక్షులు సుధీర్, కుడేరు మండల అధ్యక్షులు నగేష్, మణికుమార్, రఘు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 22 జూన్ 2024




## రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన బత్తుల బలరామకృష్ణ



శతఘ్ని న్యూస్: విజయవాడ, 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాజానగరం నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిచిన రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా బత్తుల బలరామకృష్ణ శుక్రవారం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.

## నూతన డిజిపికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా నియమితులైన సి.హెచ్. ద్వారకా తిరుమలరావుని వారి కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది. డిజిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి, దుస్సాలువాతో చిరు సత్కారం చేయడం జరిగింది.

## నూతనంగా ప్రమాణం చేసిన ఎమ్మెల్యేలు, మంత్రులకు శుభాకాంక్షలు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, చట్టసభలు ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుస్తూ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన శాసనసభ్యులు, మంత్రులకు బాలాజి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ శాసనసభకు ఎన్నికైన ప్రతి శాసన సభ్యుడు హుందాగా నడుచుకోవాలని, ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రతి మసలు కోవాల్సి ఉంటుందన్నారు. శాసనాల రూపకల్పనలో సర్వోన్నతమైన వేదికగా రాష్ట్ర ప్రజల బాగోగులకు అది బాధ్యత వహించాలని, ప్రగతి ప్రణాళికల సాఫల్య వైఫల్యాలను నిశితంగా సమీక్షిస్తూ ప్రభుత్వాలకు చట్టసభలు సరైన మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హాయంలో చట్టసభలు చర్చలూ సంవాదాల స్థానంలో అరుపులూ వెక్కిరింతలు, వ్యక్తిగత దూషణలకు పరిమితమయ్యాయని గుర్తుచేశారు. నిండు సభల్లో నాటి ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం, దానికి కొందరు వైకాపా సభ్యులు వంతపాడటం, సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడంతో చంద్రబాబు ఆరోజు తీవ్ర మనస్తాపం చెందారని, ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. ఇలాంటి సభలో నేనుండను. మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలో అడుగుపెడతాను. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు. మీ అందరికీ ఓ నమస్కారం అని 2021 నవంబరు 19న శాసనసభలో చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీష్మ ప్రతిజ్ఞ చేశారని ఆరోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి సమావేశాల వల్ల వ్యక్తిగత రాగద్వేషాలు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజా ధనం వృధాగా మారుతుందని వెల్లడించారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం, సర్కారీ విధానాల్లోని లోటుపాట్లను తూర్పారపట్టడం, మెరుగైన పాలనకు మేలిమి సూచనలు అందించడం– చట్టసభల సభ్యుల విధివిహిత కర్తవ్యం. ఆ మేరకు తమ గళాలను వినిపించేందుకు ప్రజాప్రతినిధులు అందరికీ సభలో సమాన అవకాశాలు లభించాల్సి ఉండగా గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలపై సానుకూలమైన చర్చలు కొనసాగలేదని, పరనింద, ఆత్మస్తుతిగా సభలు మారాయని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షలను తీర్చటానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రజాహితమే లక్ష్యంగా పాలన కొనసాగనుందని వెల్లడించారు. సహేతుక విమర్శలు, నిర్మాణాత్మక సలహాలతో జన క్షేమంకోసం తమవంతు పాత్రను ప్రతిపక్షంగా వైసీపీ సమర్థంగా పోషించాలని హితువు పలికారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన లోకం మాధవి



శతఘ్ని న్యూస్: విజయవాడ, 2024 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో నెల్లిమర్ల నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిచిన శ్రీమతి లోకం మాధవి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా శుక్రవారం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



శతఘ్ని న్యూస్: పెందుర్తి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ కా ర్య క్ర ము లో ఆంజనేయులు నగర్ జనసేన యూత్ వారి ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది. పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం జరిగింది కనుక ప్రస్తుతం అందుబాటులో లేకపోవడం వల్ల పెందుర్తి జనసేన నాయకులు వార్డ్ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో 94 వార్డ్ అధ్యక్షులు పిన్నింటి పార్వతి మరియు 97వ వార్డ్ అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ 88 వార్డు అధ్యక్షులు వభ్బిన శ్రీకాంత్ 96 వార్డ్ అధ్యక్షులు డిబిఎల్ నాయుడు, జనసేన నాయకులు ఉరిటి లక్కీ గోవింద్, తనకాల శ్రీనువాస్, జుత్తడ శ్రీనివాస్, ఆనంద్, మోటూరి చైతన్య, వీర మహిళ హైమ, బి శేఖర్, జనసేన నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రంపచోడవరంలో ప్రమాణ స్వీకార సంబరాలు

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ వై.రామవరం మండలం ఎన్డీఏ కూటమి మిరియాల శిరీష ప్రమాణస్వీకారం మరియు ఎన్డీఏ కూటమి నుంచి కొణిదెల పవన్ కళ్యాణ్ శాసనసభలో మొట్టమొదటిసారిగా అడుగుపెడుతున్న సందర్భంగా జనసేన నాయకులు ఆర్.పుష్పరాజ్ పి.కృష్ణారెడ్డి, వి.కళ్యాణ్ మరియు సాంబ అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్లె శ్రీకాంత్, పల్లల రమణారెడ్డి, సిరి బాలసాంబయ్య, కుప్ప శ్రీను, మడకం రామలక్ష్మి మరియు బిజెపి నాయకులు పల్లాల పండు రెడ్డి తదితరులు పాల్గొని స్వీట్స్ తో ఆనందపరిచి నినాదాలతో ఇలాంటి మరెన్నో పదవులతో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.



## దాసరి రాజుకి వినతి పత్రం ఇచ్చిన కళ్యాణ మిత్రలు


శతఘ్ని న్యూస్: ఇచ్చాపురం, ఇచ్చాపురం నియోజకవర్గ కళ్యాణ మిత్రలు దాసరి రాజుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వైసిపి ప్రభుత్వంలో ఎప్పటి లాగానే కళ్యాణ మిత్రలుగా 18 నెలలు విధుల్లో కొనసాగిన తమకు ఇన్సెంటివ్ రాలేదని మరియు గ్రామానికి ఇద్దరి చొప్పున కళ్యాణ మిత్రలుగా తీసుకోవాలని వినతిప్త్రంలో తెలియజేసారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 22 జూన్ 2024




## ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కళ్యాణ్ ని కలిసిన మైఫోర్స్ మహేష్



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్ నందు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్యాంప్ ఆఫీస్ నందు ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు మదనపల్లి జిల్లా సాధన మరియు బెంగళూరు ట్టు కడప వయా మదనపల్లి రైల్వే లైన్ సాంక్షన్ గురించి పవన్ కళ్యాణ్ ని అభ్యర్ధించడం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ టిడిపి జనసేన ముందుగా మదనపల్లి జిల్లా ఏర్పాటుకు మాట ఇచ్చిన సంగతి గుర్తుచేసి త్వరలోనే మదనపల్లి జిల్లా సాకారం అవుతుందని కడప టు బెంగళూరు రైల్వే లైన వయా మదనపల్లి మీదుగా ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలియజేశారు. అలాగే హార్స్లీ హిల్స్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిందిగా విన్నవించడం జరిగింది. పవన్ కళ్యాణ్ వివిధ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారని త్వరలోనే జనసేన పార్టీ జిల్లా వ్యాప్త సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలియజేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతానకి కృషి చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. త్వరలోనే చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేయవలసిందిగా ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ని మైఫోర్స్ మహేష్ కోరడం జరిగింది.

## కూటమి అభ్యర్థులకు జనసేన మడకశిర పట్టణ కమిటీ అభినందనలు



శతఘ్ని న్యూస్: మడకశిర, కూటమి అభ్యర్థులు 164 స్థానాల్లో గెలిచిన ఉమ్మడి అభ్యర్థులందరికీ మ డ క శి ర నియోజకవర్గం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ ఉపాధ్యక్షులు పవన్ రాధాకృష్ణ శ్రీనివాస్ ఉమర్ ఫరూక్ హరీష్ శశి ప్రీతం మహేష్ చిన్న అందరూ గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

## డీజీపీ ద్వారకా తిరుమలరావుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతనముగా నియమితులైన డీజీపీ ద్వారకా తిరుమలరావుని నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## విశాఖ ఎంపీకి అభినందనలు తెలిపిన ఎస్. కోట జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: విశాఖ ఎంపీ ముత్కుపల్లి భరత్ కి అభినందనలు తెలిపిన ఎస్.కోట జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, కొత్తవలస మండల జనసేన నాయకులు మల్లువల్స శ్రీను ఎంపీని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్. కోట నియోజకవర్గ సమస్యల పరిస్కరము గురించి వారు చర్చించారు. ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖ పార్లమెంట్లో విలీనం చేయుటకు ప్రయత్నిస్తానని, ఎస్ .కోట జిందాల్ పరిశ్రమ కార్మికుల లాకవుటు గురించి యాజమాన్యంతో చర్చించి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. బొడ్డవర అల్యూమినియం కర్మాగార సేకరణ స్థలములో ఎం.ఎస్.ఎం ఈ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాది అవకాశాలు కల్పిస్తామన్నారు. పెందుర్తి నుండి బొడ్డు వద్ద 4 లైన్స్ రోడ్డ కి కృషి చేస్తామనీ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుని త్వరితగతిన పూర్తి చేయించి రైతులకు సాగు నీరందిస్తామని, హామీ ఇచ్చారని జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు తెలిపారు.

## శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి లోకేష్ ను కోరిన వి.ఆర్.ఏ జే.ఏ.సి

శతఘ్ని న్యూస్: రాష్ట్రంలోని సుమారు 20వేల మంది వి.ఆర్.ఏలకు శాశ్వత పరిష్కారం మరియు నామిని సమస్యలు పరిష్కరించుటకు ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ వీఆర్ఏల సమస్యలు పరిష్కరించుటకు పూర్తి సహాయ సహకారాలు జనసేన పార్టీ తరపున అందిస్తామని తెలియజేశారు.

అందుకు గాను శుక్రవారం ఏపి వి.ఆర్.ఏ జే.ఏ.సి నాయకులు అందరూ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మన వీఆర్ఏల యొక్క సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా కోరడం జరిగింది. గత 5 సంవత్సరాలనుండి మన వి.ఆర్.ఏలు ఎదుర్కొన్న సమస్యలన్నింటిని వివరంగా లోకేష్ కి చెప్పడం జరిగింది. దీనికి స్పందించిన లోకేష్ వీఆర్ఏల సమస్యలు అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందని త్వరలోనే దీనిపైన విధివిధానాలు రూపొందించి వీఆర్ఏ జేఏసీ నాయకులను చర్చలకు పిలిపించి మీకు న్యాయం చేస్తామని తెలియజేశారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: రాజోలు, అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కేశవదాసుపాలెం ఉండపల్లి వారి మేరక అమృత్సవర్ గ్రామపంచాయతీ చెరువుల వద్ద గ్రామ సర్పంచ్ మేడిది సరోజ అధ్యక్షతన ఎంపీటీసీ ఉండపల్లి సాయికుమారి అంజి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఉపాధి హామీ కూలీలు అలాగే ఎనర్జీఎస్ సిబ్బంది జనసేన, టీడిపి, బీజేపీ నాయకులు కార్యకర్తలు యోగా ఆసనాలు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా క్లింకార కొణిదెల జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: కదిరి, గ్లోబల్ స్టార్ & మెగాపవర్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ , కొణిదెల ఉపాసన గారాలపట్టి క్లింకార కొణిదెల మొదటి పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి కదిరి టీమ్ ఆధ్వర్యంలో మాధవ గురుకులంలో ఉన్న నిరాశ్రిత పిల్లల మధ్య ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. చిన్నారి తల్లికి ఆ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి, దేవీ అమృతవల్లి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మెగాలిటిల్ ప్రిన్సెస్ క్లింకార కు హృదయ పూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల, చక్రధర్ బాబు, పొరకాల రాజేంద్ర ప్రసాద్, అరవింద్, చక్రి, కార్తీక్, చిన్నా, మునిగోపాల్, హరి ప్రసాద్ తదితర రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి సభ్యులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 22 జూన్ 2024





# స్వచ్ఛమైన తాగు నీరు కూడా అందించే పరిస్థితి లేకుండా నిధులు మళ్లించేశారా?

* స్థానిక సంస్థలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులు, స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం ఏమవుతుందో సమగ్ర నివేదిక ఇవ్వండి
* గ్రామీణులకు సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల భయం లేకుండా చూడండి
* స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కట్టుబడి పని చేయాలి
* తాగు నీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలి
* పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్., వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు
* కాకినాడ, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో డయేరియా ప్రబలడంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అత్యవసర సమీక్ష
* సమీక్షలో పాలుపంచుకున్న పురపాలక శాఖ మంత్రి శ్రీ పి.నారాయణ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

శతఘ్ని న్యూస్: వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టడి చేసేందుకు ఓ సమగ్ర ప్రణాళికను అధికారులు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. ప్రతి ఏటా వర్షా కాలంలో వాతావరణం మారే సమయంలో వచ్చే వ్యాధులు గ్రామీణుల జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తున్నాయని, వారి ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆందోళన వ్యక్తం చేశారు. తాగు నీటి కాలుష్యం మూలంగానే డయేరియా, విష జ్వరాలు లాంటివి ప్రబలుతున్నాయని... శుద్ధమైన జలం అందించేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని దిశానిర్దేశం చేశారు. ఇటీవలే కాకినాడ జిల్లా కొమ్మనపల్లి, బెండపూడి గ్రామాల్లో అతిసారం కేసులు నమోదయ్యాయి. అదే విధంగా గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో డయేరియా ప్రబలిన నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అత్యవసరంగా పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్., పురపాలక, వైద్య ఆరోగ్య శాఖల ఉన్నతాధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో పురపాలక శాఖ మంత్రి శ్రీ పి.నారాయణ గారు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు పాలుపంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ నీరబ్ కుమార్ ప్రసాద్ గారు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు, స్థానిక సంస్థలకు వివిధ పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని గత ప్రభుత్వం సి.ఎఫ్.ఎం.ఎస్. ద్వారా మళ్లించేయడంతో గ్రామాల్లో రక్షిత తాగు నీరు కూడా అందించలేని పరిస్థితి నెలకొన్న విషయం ఈ సమీక్షలో గుర్తించారు. స్థానిక సంస్థల నిధులు, ఆదాయాన్ని గత అయిదేళ్లలో మళ్లించడంపై ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ప్రశ్నించి– దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఆర్థిక సంవత్సరం, ఎంత మేర నిధులను మళ్లించారనే విషయాలను స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.

* నీటి కాలుష్యాన్ని గుర్తించాము

గ్రామాల్లో ప్రతి బుధవారం కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ల ద్వారా తాగు నీటి సరఫరా ఎక్కడి నుంచి చేస్తున్నారో అక్కడ శాంపిల్లు తీసి పరీక్షించే వ్యవస్థ ఉందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల మొదటి రెండు వారాల్లో 10,047 శాంపిల్లు తీస్తే 217 శాంపిళ్లలో బాక్టీరియా వల్ల కలుషితం అయినట్లు గుర్తించామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెంటనే స్పందించి సదరు వాటర్ సోర్సెస్ దగ్గర నుంచి సరఫరా ఆపివేసి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల అంశంతోపాటు, ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లోనూ, తాగునీరు కలుషితమై ప్రజలు డయేరియా బారిన పడిన ఘటనలపై మంత్రులు అధికారుల వివరణ కోరారు. తాగు నీటి పైపు లైన్లలో డ్రైనేజీ నీరు కలిసిపోతుండటంతో నగరాలు, పట్టణాల్లో అతిసారం కేసులు నమోదవుతున్నాయని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. తాగు నీటి సరఫరా పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపు లైన్ల తనిఖీ ఎప్పటికప్పుడు జరిగేలా చొరవ తీసుకోవాలని, ఎక్కడైనా మరమ్మతులు అవసరం అయితే తక్షణమే చేయాలని మంత్రులు ఆదేశించారు. ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు శక్తివంచన లేకుండా పని చేయాలని చెప్పారు.

* మూడు శాఖలు కలసి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి

గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత మంచినీటి సరఫరా విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ తగదని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను ముందుగానే పసిగట్టి, వాటిని నివారించేలా అధికారులు కింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులను అరికట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ సదా సిద్ధంగా ఉండాలని, పంచాయతీరాజ్, పురపాలక అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. వచ్చే సీజన్ లో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ప్రజల్లో సైతం వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, నీటిని కాచి తాగడం గురించి ఇంటింటి ప్రచారం చేపట్టాలని సూచించారు.

# శబరి శ్రీరామ క్షేత్రంలో గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: చారిత్రాత్మక విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెడుతున్న అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేరున శబరి శ్రీరామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు జరిపిన జనసేన నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమిలో భాగంగా 21 అసెంబ్లీ సీట్లు, 2 పార్లమెంట్ సీట్లలలో పోటీ చేసి అన్నింటిని గెలిపించుకొని 100 శాతం స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక విజయం సాధించి 21 మందితో 21వ తేదీ అనగా శుక్రవారం అసెంబ్లీలో అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ కి శుభాభినందనలు. ఊహించిన దాని కంటే చాలా గొప్పగా డిప్యూటీ సీఎం హోదాలో అసెంబ్లీలో పవన్ కళ్యాణ్ అడుగుపెడుతున్నారు. ఈ ఆనందోత్సాహాలను జూన్ 4వ తేదీ నుంచి రాష్ట్రంలోని ప్రజలందరూ ఒక పండుగలా జరుపుకుంటున్నారు. చాలా చోట్ల ప్రజలు కళ్యాణ్ గెలుపుతో దేవుళ్ళకు మొక్కులు తీర్చుకుంటున్నారు. కళ్యాణ్ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి చేసిన మొదటి సంతకం ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన వన సంబంధిత పనులకు అనుసంధానించి నిధులు మంజూరుపై చేశారు. రెండో సంతకాన్ని గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాలు నిర్మాణానికి సంబంధించిన ఫైల్‌పై సంతకం చేశారు. ఈ రెండు సంతకాలతో మా నాయకుడు ఏం సాధించబోతున్నాడో దేశానికి తెలియజేశాడు. రెండు రోజుల్లో సుమారు 20 గంటల పాటు ఏకధాటిగా ఆయన సమీక్షలు చేస్తూ అన్ని శాఖలపై పట్టు సాధించే దిశగా తొలి అడుగులు వేశారు. ఎన్ని స్థానాల్లో పోటీ చేశాడో అన్ని స్థానాల్లో వందకి వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి చరిత్ర సృష్టించాడు. అన్నీ వర్గాలకు సమానంగా అవకాశాలు కల్పించడం, అన్నీ వర్గాల వారు ఈ సమాజంలో గౌరవంగా బతకడం, అన్ని వర్గాలకు రాజ్యాధికారం అందే విధంగా కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ ఆదర్శవంతమైన పాలన సాగించాలని, అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ఆ రోజున ఎక్కడైతే మా పవన్ కళ్యాణ్ గెలవాలని పూజలు జరిపామో, అదే స్థలంలో ఈరోజు పవన్ కళ్యాణ్ గెలిచారని పూజలు జరపడం చాలా సంతోషంగా ఉంది. ఇకపోతే పదవులు దక్కలేదని కులాలు మార్చుకునే వారు ఎక్కడ, అందరూ సమాన స్థాయిలో జీవించాలని, ప్రతీ ఒక్కరు తనవారని కులం ప్రస్తావన లేని రాజ్యం కావాలని పోరాడే మా పవన్ కళ్యాణ్ గారు ఎక్కడ. కులం మార్చుకొని వెనక ముందు ఏవో తగిలించుకున్నారు గాని ఇంటి పేరు మార్చుకోవడం మర్చిపోయారు మా ఉప్మా పద్మనాభం గారు. ఆయన స్మారకార్థం ఈరోజు ఉప్మా, కాఫీలు మా మద్దతుదారులందరికీ అందజేశాం. ఇంటి పేరు కూడా కేడి(కాపు ద్రోహి) అనో, వైఎస్ అనో, ఉప్మా కాఫీ అనో పెట్టుకోవడం మంచిది. సాటి వ్యక్తి గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ప్రత్యేకంగా ఆశయ సాధన కోసం వచ్చిన వారి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలుసుకోమని తెలియజేస్తూ, ఈ ఆనంద సమయాలలో మా విజయోత్సవాన్ని కాక ప్రజా సంక్షేమం గురించి ఈ పూజలు చేస్తున్నామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్ వారి సతీమణి విజయలక్ష్మి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, కృష్ణ పెన్నా జిల్లాల వీర మహిళా కోఆర్డినేటర్ నాగరత్నం యాదవ్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, చిరంజీవి యువత అధ్యక్షులు ఈగి సురేష్, జనసేన నాయకులు సుధా మాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మంగుప్తా, కళ్యాణి, శ్రీనివాసులు, శ్రీలక్ష్మి, కళ్యాణి, జనసేన నాయకులు కరీం, సుల్తాన్, అలేఖ్, షఫీ, హసీనా, హేమచంద్ర యాదవ్, శరవణ, షాజహాన్, ప్రశాంత్ గౌడ్, బాలు, శ్రీకాంత్ మరియూ ఇతర జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయినాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గ జనసేన టీమ్ శుక్రవారం వీరఘట్టం మండలం వండువా గ్రామ శ్రీ షిరిడి సాయినాథ్ ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కారణం ఏమటి అంటే ఈ రోజు ఉదయం 9:46 నిమిషాలకు అసెంబ్లీ ప్రారంభం తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆంధ్ర రాష్ట్ర జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో, ప్రస్తుత ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్, పాలకొండ నియోజకవర్గం లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా అసెంబ్లీ లో అడుగుపెట్టిన నిమ్మక గోపాల్ రావు తనయుడు నిమ్మక జయకృష్ణ పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యేగా తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నా సందర్భంగా బాబా ఆశీస్సులు కావాలి అని మొక్కలు మొక్కడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ పాపమ్మ పేట జనసేన నాయకులు రఘుమండల గణేష్ గోలి అనిల్ గొర్రిల సురేష్ పిన్నింటి గోవింద్ గార రమేష్ పాల్గొన్నారు.